www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)
## సంగ్రహణాత్మక మూల్యాంకనం – I
### పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం
### పేపర్ – II

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | మొత్తం మార్కులు: 40 |
|---|---|---|
| సమయం: 2 గం.15 ని. | పార్టు – A | మార్కులు: 30 |

సూచన: మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదవండి. మిగతా 2 గంటల సమయంలో జవాబులు రాయండి.

**I.** అవగాహన – ప్రతిస్పందన (చదవడం – అవగాహన చేసుకోవడం)

**అ)** కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **5 × 1 = 5**

విశ్వామిత్రుడు దశరథుడితో తాను వచ్చిన పనిని తెలుపుతానన్నాడు. దాన్ని ఆచరించమన్నాడు. ఆడినమాట తప్పవద్దన్నాడు. అసలు విషయం చెప్పాడు. "ఓ రాజా! నేనొక యజ్ఞాన్ని సంకల్పించాను. కాని మారీచ, సుబాహులనే రాక్షసులు ఆ యజ్ఞానికి విఘ్నాలు కలిగిస్తున్నారు. వారిని కోపించడానికి, శపించడానికి శక్తి ఉన్నా యజ్ఞదీక్షలో ఉన్నాను కాబట్టి అది నాకు తగని పని. అందుకు సత్యపరాక్రముడు, శూరుడు అయిన శ్రీరాముడిని పదిరోజుల పాటు నా వెంట పంపు. అతడే ఆ రాక్షసులను చంపగల సమర్థుడు. నా వెంట వచ్చి యాగ సంరక్షణ చేయడం వల్ల శ్రీరాముడికి అనేక శ్రేయస్సులు కలుగుతాయి. శ్రీరాముడి పరాక్రమం ఎలాంటిదో నాకు బాగా తెలుసు. నాకే కాదు వసిష్ఠుల వారికి, వామదేవాది మహర్షులకూ తెలుసు. వారంతా అంగీకరించిన తర్వాతే రాముడిని నాతో పంపు" అని అన్నాడు.

**1.** "యజ్ఞం చేయాలని సంకల్పించాను" అని విశ్వామిత్రుడు ఎవరితో అన్నాడు?

**2.** యజ్ఞానికి విఘ్నాలు కలిగిస్తున్న రాక్షసులు ఎవరు?

**3.** విశ్వామిత్రుడు ఎన్ని రోజులపాటు రాముడిని పంపమన్నాడు?

**4.** రాక్షసులను చంపగల సమర్థుడు ఎవరు?

**5.** ఏయే మహర్షులకు శ్రీరాముడి పరాక్రమం తెలుసు?

**ఆ)** కింది పేరా చదివి ప్రశ్నలు తయారు చేయండి. **5 × 1 = 5**

జానపద సాహిత్యంలో గేయానికి ప్రముఖ స్థానం ఉంది. అన్నిట్లోనూ గేయం మొదట పుట్టిందని విద్వాంసులు తేల్చిచెప్పారు. పని సమయంలో కలిగే అలసటను తొలగించుకోవడం కోసం నోట పలికిన శబ్దాలే ఆ తర్వాత అర్థయుక్తమైన పదాలై గేయంగా జానపద గేయ ప్రాశస్త్యానికి, వ్యాప్తికి మూలం ఇది ఏక కర్తృకమై జనాదరణ పొందడమని మరికొందరు, ఇది సంప్రదాయకమూలమై ప్రాదుర్భవించడమే కారణమని ఇంకా కొందరు తమ తమ అభిప్రాయాలను వెలి బుచ్చారు. ఈ కారణంగా ఏక మూల సిద్ధాంతం, బహుమూల సిద్ధాంతం ప్రచారంలోకి వచ్చినై.

**6.** . . . . . . . . . . .

**7.** . . . . . . . . . . .

**8.** . . . . . . . . . . .

**9.** . . . . . . . . . . .

**10.** . . . . . . . . . . .

**ఇ)** కింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి. **1 × 5 = 5**

**11.** కులమున్ రాజ్యమున్ ……...... వదాన్యోత్తమా!

www.eenadupratibha.net

ఈ) **కింది పద్యాన్ని చదివి అర్థంచేసుకోండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

పట్టు పట్టరాదు పట్టి విడువరాదు
పట్టెనేని బిగియ బట్టవయు
బట్టు విడుటకన్న బరగ జచ్చుట మేలు
విశ్వధాభిరామ వినురవేమ!

**12.** పట్టి విడువనిది ఏమిటో చెప్పండి?

**13.** పడితే ఎలా పట్టాలి?

**14.** పై పద్యంలో చావడం ఎందుకు మేలన్నాడు?

**15.** పై పద్యంలో మకుటం ఏది?

**16.** పై పద్యంలో రాసిన కవి ఎవరు?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత**

**సూచన: కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**17.** మంచి గుణాలను తెలియజేస్తూ మిత్రుడికి లేఖ రాయండి.

**18.** పల్లె అందాలను తెలుపుతూ కవిత రాయండి.

**19.** పరిసరాల పరిశుభ్రత కోసం అందరూ కృషి చేయాలని తెలుపుతూ కరపత్రం తయారు చేయండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 ని. **పార్టు – B** మార్కులు: 10

**III. భాషాంశాలు (వ్యాకరణం)** **10 × 1 = 10**

**20.** గర్వోన్నతి విడదీయండి.

**21.** సవర్ణదీర్ఘ సంధి సూత్రంరాసి, ఉదాహరణ ఇవ్వండి.

**22.** కళ్యాణ ఘంటలు

విగ్రహవాక్యం రాసి సమాసం పేరు తెలపండి.

**23.** రూపక సమాసానికి ఉదాహరణ రాయండి.

**24.** ఆటవెలది పద్య లక్షణాలు రాయండి.

**25.** యశస్విని కవితలు రాసింది (కర్మణి వాక్యంగా మార్చండి.)

**26.** తెలంగాణమ్మున గడ్డి పోచయును సంధించెన్ కృపాణమ్మురా

(గురువు లఘువులను గుర్తించి, గణవిభజన చేసి, ఏ పద్యపాదమో తెలపండి.)

**27.** నాగరాజు అన్నం తిన్నాడు. నాగరాజు బడికి వచ్చాడు. (సంశ్లిష్ట వాక్యంగా మార్చండి)

**28.** ఛేకానుప్రాస అలంకారం అంటే ఏమిటో రాయండి.

**29.** "నాకు ఆకలి అవుతుంది" అని సిరి అమ్మతో అంది. (పరోక్ష కథనంలోకి మార్చండి.)

**పార్టు – B సమాధానాలు**

**20.** గర్వ + ఉన్నతి

**21.** అ, ఇ, ఉ, ఋలకు అనే అచ్చులు పరమైతే వాటి దీర్ఘం ఏకాదేశమవుతుంది.

**ఉదా:** శ్రావణాభ్రము

**22.** కళ్యాణం కొరకు ఘంటలు – చతుర్థి తత్పురుష సమాసం

**23.** బ్రతుకుత్రోవ

**24.** నాలుగు పాదాలు ఉంటాయి, 1, 3 పాదాల్లో 3 సూర్యగణాలు, 2 ఇంద్రగణాలు వస్తాయి. 2, 4 పాదాల్లో 5 సూర్యగణాలు వస్తాయి. యతి స్థానం 1 – 4 కు చెల్లుతుంది. ప్రాసనియమం ఉండదు.

**25.** కవితలు యశస్విని చేత రాయబడ్డాయి.

**26.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I ∪ | ∪ I I | ∪ I ∪ | I I I | ∪ ∪ ∪ | I ∪ ∪ | I ∪ |
| తె ల గా | ణ మ్ము న | గ డ్డి పో | చ యు ను | సం ధిం చెన్ | కృ పా ణ | మ్ము రా |

ఇది మత్తేభ పద్యం

**27.** నాగరాజు అన్నం తిని, బడికి వచ్చాడు.

**28.** ఒక పదాన్ని అర్థ భేదంతో వెంట వెంటనే ప్రయోగించితే అది ఛేకానుప్రాస అలంకారం అవుతుంది.

**ఉదా:** నీళ్లల్లో తేలు తేలు తదా!

**29.** తనకు ఆకలి అవుతుందని సిరి అమ్మతో అంది.

**రచయిత: జి. అంజాగౌడ్**

www.eenadupratibha.net